| 34. | Sri N. Narasimha Rao | Bandar |
| 35. | Sri E. Peddi Reddy | Huzurabad |
| 36. | Sri A. Prabhakar Reddy | Allur |
| 37. | Sri A. Rajendra Prasad | Vemur |
| 38. | Sri Akbaruddin Owaisi | Chandrayangutta |
| 39. | Smt. P.J. Amruta Kumari | Palakonda (S.C.) |
| 40. | Smt. P. Anantha Lakshmi | Sampara |
| 41. | Sri M. Anantha Varma | Bapatla |
| 42. | Sri D. Anjaneyulu | Kondepi |
| 43. | Sri N. Anjaneyulu | Yellareddy |
| 44. | Sri R.S.D.P. Appala Narasimha Raju | Bheemunipatnam |
| 45. | Sri G. Appala Suryanaryana | Srikakulam |
| 46. | Smt. Galla Aruna Kumari | Chandragiri |
| 47. | Kum. Aruna Thara | Jukkal (S.C.) |
| 48. | Sri Asaduddin Owaisi | Charminar |
| 49. | Smt. K. Atchamamba | Burugupudi |
| 50. | Sri K. Atchannaidu | Harischandrapuram |
| 51. | Sri Ayyji Vema Manepalli | Nagaram (S.C.) |
| 52. | Sri J. Babaji Rao | Gopalapuram (S.C.) |
| 53. | Sri P. Babumohan | Andole (S.C.) |
| 54. | Sri Anne Babu Rao | Vuyyuru |
| 55. | Sri Gadde Babu Rao | Cheepurupalli |
| 56. | Sri D.V. Balavardhana Rao | Gannavaram |
| 57. | Smt. P. Bapanamma | Prathipadu |
| 58. | Sri Bhadraiah Sreeram | Mahabubabad |

| (1) | (2) | (3) |
|---|---|---|
| 59. | Sri R.P. Bhanj Deo | Salur (S.T.) |
| 60. | Sri B. Bhaskara Rama Rao | Peddapuram |
| 61. | Sri Ghattu Bheemudu | Gadwal |
| 62. | Sri P. Brahmaiah | Rajampet |
| 63. | Sri M. Buddha Prasad | Avanigadda |
| 64. | Sri G. Butchaiah Chowdary | Rajahmundry |
| 65. | Sri P. Chalapathi Rao | Elamanchili |
| 66. | Sri S. Chandra Mohana Reddy | Sarvepalli |
| 67. | Dr. A. Chandra Sekhar | Vikarabad (S.C.) |
| 68. | Sri S. Chandra Sekhar | Palair (S.C.) |
| 69. | Sri K. Chandra Shakher Rao | Siddipet |
| 70. | Sri M. Chandra Shekar | Jadcherla |
| 71. | Sri R. Chenga Reddy | Nagari |
| 72. | Dr. G. Chinna Reddy | Wanparthy |
| 73. | Sri V.V.S.S. Chowdary | Alamuru |
| 74. | Sri M. Damodar Reddy | Kamalapur |
| 75. | Sri P. David Raju | Santhanuthalapadu (S.C.) |
| 76. | Sri E. Dayakar Rao | Wardhannapet |
| 77. | Sri K. Dayakar Reddy | Amarchinta |
| 78. | Sri Suddala Devaiah | Narella (S.C.) |
| 79. | Sri K. Devender Rao | Karimnagar |
| 80. | Sri M. Dharma Rao | Hanamkonda |
| 81. | Sri N. Divakar Rao | Luxettipet |
| 82. | Sri J.C. Diwakar Reddy | Tadpatri |
| 83. | Smt. J. Durgamba | Macherla |
| 84. | Sri B. Durga Prasad Rao | Gudur (S.C.) |
| 85. | Sri Fareeduddin | Zahirabad |
| 86. | Sri G. Gaddenna | Mudhole |
| 87. | Sri K. Ganapathi Rao | Vunukuru |
| 88. | Sri B.Ch. Garataiah | Addanki |

| (1) | (2) | (3) |
|---|---|---|
| 89. | Sri D. Gopal | Suryapet (S.C.) |
| 90. | Sri N. Gopala Rao | Kothuru (S.T.) |
| 91. | Sri P. Govardhan Reddy | Munugode |
| 92. | Sri B. Goverdhan | Armoor |
| 93. | Sri Gurnath Reddy | Kodangal |
| 94. | Sri K. Hanumantha Rao | Nuzivid |
| 95. | Sri M. Hanumantha Rao | Mangalagiri |
| 96. | Sri K. Haribabu | Visakhapatnam - I |
| 97. | Sri K. Harishwar Reddy | Pargi |
| 98. | Smt. Hymavathidevi Sobha | Srungavarapukota (S.T.) |
| 99. | Sri P. Indra Reddy | Chevella |
| 100. | Sri A. Indrakaran Reddy | Nirmal |
| 101. | Sri N. Indrasena Reddy | Malakpet |
| 102. | Smt. Ch. Jagadeeswari | Allavaram (S.C.) |
| 103. | Sri P. Jagan Mohana Rao | Bobbili |
| 104. | Sri G. Jaipal Yadav | Kalwakurthy |
| 105. | Sri Jaleel Khan | Vijaywada - West |
| 106. | Sri K. Jana Reddy | Chalakurthy |
| 107. | Sri C.K. Jayachandra Reddy | Chittoor |
| 108. | Sri K. Jayaram | Singanamala (S.C.) |
| 109. | Sri T. Jeevan Reddy | Jagtial |
| 110. | Smt. Johar Mocherla | Achanta (S.C.) |
| 111. | Dr. S.A. Khaleel Basha | Cuddapah |
| 112. | Sri N. Kiran Kumar Reddy | Vayalpad |
| 113. | Sri P. Kista Reddy | Narayankhed |
| 114. | Sri K. Koteswara Rao | Madhira |
| 115. | Sri B. Krishnaiah | Atmakur |
| 116. | Sri Ch. Krishna Murthy | Tirupathi |
| 117. | Sri J. Krishna Murthy | Gurzala |
| 118. | Sri J. Krishna Rao | Kollapur |
| 119. | Sri M.V. Krishna Rao | Ichapuram |
| 120. | Sri P.V.V.P. Krishna Rao | Eluru |

| (1) | (2) | (3) |
|---|---|---|
| 121. | Smt. G. Kuthuhalamma | Vepanjeri (S.C.) |
| 122. | Sri Kanna Lakshminarayana | Pedakurapadu |
| 123. | Sri P. Laxmaiah | Jangaon |
| 124. | Dr. K. Laxman | Musheerabad |
| 125. | Dr. P. Mahender Reddy | Tandur |
| 126. | Sri M. Mareppa | Alur (S.C.) |
| 127. | Smt. G. Mariya Kumari | Nidmolu (S.C.) |
| 128. | Sri K. Meenakshi Naidu | Adoni |
| 129. | Sri K. Mohan Rao | Pathapatnam |
| 130. | Sri N. Moola Reddy | Anaparthy |
| 131. | Sri Mumtaz Ahmed Khan | Yakutpura |
| 132. | Sri C. Muthyam Reddy | Dommat |
| 133. | Dr. M.V. Mysura Reddy | Kamalapuram |
| 134. | Sri K. Nagarjuna Reddy | Cumbum |
| 135. | Sri D. Nagender | Asifnagar |
| 136. | Sri G. Nagesh | Boath (S.T.) |
| 137. | Sri Y. Nageswara Rao | Kankipadu |
| 138. | Sri Gottipati Narasaiah | Martur |
| 130. | Sri Y. Narayanaswamy | Tadepalligudem |
| 140. | Sri P. Narayanaswamy Naidu | Bhogapuram |
| 141. | Sri D. Narendra Kumar | Ponnur |
| 142. | Sri Gummadi Narsaiah | Yellandu (S.T.) |
| 143. | Sri Mathangi Narsaiah | Myadaram (S.C.) |
| 144. | Sri N. Narsimhaiah | Nakrekal |
| 145. | Sri M. Narsimhulu | Alair (S.C.) |
| 146. | Sri S. Palakondrayudu | Rayachoty |
| 147. | Sri R. Papa Rao | Sircilla |
| 148. | Sri M.S. Parthasarathi | Kadiri |
| 149. | Sri B. Partha Sarathi Reddy | Panyam |
| 150. | Sri M. Peda Rathaiah | Parathipad |
| 151. | Sri K. Peddakonda Reddy | Markapur |

| (1) | (2) | (3) |
|---|---|---|
| 152. | Sri S. Pitchi Reddy | Darsi |
| 153. | Sri K. Prabhakar Reddy | Thamballapalle |
| 154. | Sri R. Prakasha Reddy | Narsampet |
| 155. | Sri D. Prasada Rao | Narasannapet |
| 156. | Sri N. Prasanna Kumar Reddy | Kovur |
| 157. | Smt. K. Prathibha Bharathi | Etcherla (S.C.) |
| 158. | Sri Premsingh Rathore | Maharajgunj |
| 159. | Sri P. Pulla Rao | Chilakaluripet |
| 160. | Sri U. Purushotham Reddy | Ramannapet |
| 161. | Sri J.R. Pushpa Raju | Tadikonda (S.C.) |
| 162. | Sri P. Raghunatha Reddy | Nallamada |
| 163. | Sri S. Raghurami Reddy | Mydukur |
| 164. | Sri N. Raghuveera Reddy | Madakasira |
| 165. | Sri D. Raghya Naik | Devarakonda (S.T.) |
| 166. | Sri Y.T. Raja | Tanuku |
| 167. | Sri B. Rajaiah | Parkal (S.C.) |
| 168. | Sri S. Rajaiah | Bhadrachalam (S.T.) |
| 169. | Sri N. Rajalingam | Cherial |
| 170. | Sri Y. Raja Ramachander | Kaikalur |
| 171. | Sri B. Rajasekhara Reddy | Nandikotkur |
| 172. | Sri R. Rajasekhara Reddy | Puttur |
| 173. | Sri S. Rajeswar | Sanathnagar |
| 174. | Smt. N. Rajyalakshmi | Venkatagiri |
| 175. | Sri K. Ramachandra Raju | Undi |
| 176. | Sri P. Ramachandra Reddy | Piler |
| 177. | Sri Ch. Ramakrishna Reddy | Koilkuntla |
| 178. | Sri G. Ramakrishna Reddy | Peddapalli |
| 179. | Sri P. Rama Rao | Chirala |
| 180. | Sri P. Rama Subba Reddy | Jammalamadugu |
| 181. | Sri Ramesh Rathod | Khanapur (S.T.) |
| 182. | Sri R. Ramesh Kumar Reddy | Lakkireddipalle |

| (1) | (2) | (3) |
|---|---|---|
| 183. | Sri J. Ram Mohan Rao | Kadiam |
| 184. | Sri Anam Ramnarayana Reddy | Rapur |
| 185. | Sri P. Ramulu | Achampet (S.C.) |
| 186. | Sri G.S. Rao | Kovvur |
| 187. | Dr. P.V. Rathnaiah | Sullurpet (S.C.) |
| 188. | Sri J. Rathnakar Rao | Buggaram |
| 189. | Sri P. Ravindra | Penukonda |
| 190. | Sri R. Ravindranath Reddy | Alampur |
| 191. | Sri Reddi Satyanarayana | Madugula |
| 192. | Sri D.S. Redya Naik | Dornakal |
| 193. | Sri K. Revatipathi | Tekkali |
| 194. | Sri Sainath Gowd | Gooty |
| 195. | Sri P. Sambasiava Raju | Sathivada |
| 196. | Sri G. Sambasiva Rao | Dendulur |
| 197. | Sri B. Sanjeeva Rao | Gajwel (S.C.) |
| 198. | Sri T. Sanyasi Appala Naidu | Gajapathinagaram |
| 199. | Smt. A. Saradamba | Kalyandurg (S.C.) |
| 200. | Sri B. Saraiah. | Warangal |
| 201. | Sri B. Satyananda Rao | Kothapeta |
| 202. | Sri K. Satyanarayana Goud | Choppadandi |
| 203. | Sri K. Satyanarayana | Sangareddy |
| 204. | Sri B. Satyanarayana Murthy | Paravada |
| 205. | Dr. Metla Satyanarayana Rao | Amalapuram |
| 206. | Sri B. Satya Rao | Chodavaram |
| 207. | Sri G. Sayanna | Secunderabad Contonment (S.C.) |
| 208. | Sri B. Seetha Rami Reddy | Atmakur |
| 209. | Dr. P. Shanker Rao | Shadnagar (S.C.) |
| 210. | Smt. R. Shoba | Madanapalle |
| 211. | Smt. B. Shoba Nagi Reddy | Allagadda |
| 212. | Sri M. Sikhamani | Kodumur (S.C.) |

| (1) | (2) | (3) |
|---|---|---|
| 213. | Dr. K. Siva Prasada Rao | Narasaraopet |
| 214. | Dr. D. Sivaram | Kandukur |
| 215. | Sri Y.G. Sivarama Reddy | Uravakonda |
| 216. | Sri M. Sivunnaidu | Parvathipuram |
| 217. | Sri N. Sreedhar Reddy | Punganur |
| 218. | Sri D. Sridhar Babu | Manthani |
| 219. | Sri D. Srinivas | Nizamabad |
| 220. | Sri T. Srinvas Yadav | Secunderabad |
| 221. | Sri Kota Srinivasa Rao | Vijayawada - East |
| 222. | Sri Vanka Srinivasa Rao | Polavaram (S.T.) |
| 223. | Sri R. Srinivasu | Miryalaguda |
| 224. | Sri S.V. Subba Reddy | Pattikonda |
| 225. | Dr. P. Subhadra | Asifabad (S.C.) |
| 226. | Dr. N. Sudhakar Rao | Chennur |
| 227. | Sri Sudershan Reddy | Bodhan |
| 228. | Smt. V. Suneetha Reddy | Narsapur |
| 229. | Smt. K. Surekha | Shayampet |
| 230. | Sri K.R. Suresh Reddy | Balakonda |
| 231. | Sri A.V. Suryanarayana Raju | Razole |
| 232. | Sri K. Surayapratap Reddy | Dharamavaram |
| 233. | Sri N. Swamydas | Tiruvur (S.C.) |
| 234. | Sri Syed Sajjad | Karwan |
| 235. | Dr. M. Thippeswamy | Palamaner (S.C.) |
| 236 | Sri E. Thirupathi Naidu | Kanigiri |
| 237. | Sri T. Thrimurtulu | Ramachandrapuram |
| 238. | Sri S. Udaya Bhanu | Jaggayyapet |
| 239. | Smt. G. Uma | Tenali |
| 240. | Sri D. Uma Maheswara Rao | Nandigama |
| 241. | Sri N. Uttam Kumar Reddy | Kodad |
| 242. | Sri N. Varadarajulu Reddy | Proddatur |
| 243. | Sri V. Varada Rama Rao | Therlam |

| (1) | (2) | (3) |
|---|---|---|
| 244. | Smt. P. Varalakshmi | Visakhapatnam-II |
| 245. | Sri D. Veerabhadra Rao | Anakapalli |
| 246. | Sri S. Veerabhadra Rao | Pithapuram |
| 247. | Sri P. Veeraiah | Mulug (S.T.) |
| 248. | Sri Y. Veeranjaneyulu | Sattenapalli |
| 249. | Sri K. Veera Raghavendra Rao | Penugonda |
| 250. | Sri M. Veera Venkata Satyanarayana | Chintapalli (S.T.) |
| 251. | Sri K. Venkat Reddy | Nalgonda |
| 252. | Sri J. Venkata Appa Rao | Jaggampeta |
| 253. | Sri M. Venkata Ramana Rao | Kunchinapudi |
| 254. | Sri T. Venakta Ramana Reddy | Metpalli |
| 255. | Sri C.C. Venkata Ramudu | Hindupur |
| 256. | Sri Ch. Venkata Rao | Payakaraopeta (SC) |
| 257. | Sri K. Venkata Rao | Malleswaram |
| 258. | Sri G. Venkata Reddy | Duggirala |
| 259. | Sri R. Venkata Reddy | Shujathanagar |
| 260. | Sri P.G. Venkata Reddy Naidu | Pendurthi |
| 261. | Sri A. Venkata Satyanarayana | Palacole |
| 262. | Sri M. Venkata Subbaiah | Repalle |
| 263. | Sri T.G. Venkatesh | Kurnool |
| 264. | Sri B. Venkateswar | Indurthi |
| 265. | Sri P. Venkateswara Rao | Mudinepalli |
| 266. | Sri Sankineni Venkateswar Rao | Tungathurthi |
| 267. | Sri Seethamseti Venkateswara Rao | Yellavaram (S.T.) |
| 268. | Sri Vanama Venkateswara Rao | Kothagudem |
| 269. | Sri Vanamadi Venkateswara Rao | Kakinada |
| 270. | Sri T. Venkateswarlu | Burgampahad (S.T.) |
| 271. | Sri V. Venugopal Reddy | Kavali |
| 272. | Sri P. Venugopala Reddy | Rayadurg |
| 273. | Sri P. Vijayakumar Reddy | Giddalur |
| 274. | Sri S. Vijayarama Raju | Naguru (S.T.) |

| (1) | (2) | (3) |
|---|---|---|
| 275. | Sri K. Vijayarami Reddy | Udayagiri |
| 276. | Sri K. Viswanadham | Unguturu |
| 277. | Sri A. Vittal Reddy | Ramayampet |
| 278. | Sri Ch. Vivekananda | Mummidivaram |
| 279. | Sri A. Vivekananda Reddy | Nellore |
| 280. | Sri V. Yelamanda Rao | Vinukonda |
| 281. | Sri Y. Yella Reddy | Makthal |
| 282. | Sri Younis Sulthan | Khammam |
| 283. | Sri Yousug Ali | Kamareddy |
| 284. | Sri S.M. Ziauddin | Guntur - I |

**మిస్టర్ స్పీకర్ ప్రొటెమ్ :-** ఇంతకు ముందు పేర్లను పిలిచినపుడు హాజరు కాలేని సభ్యులు ఇపుడు సభలో ఉన్నట్లయితే వారిని ప్రత్యేక కార్యదర్శి వద్దకు రావలసిందిగా కోరుతున్నాను.

( ఎవరూ రాలేదు)

సభలో ప్రమాణము లేదా ప్రతిజ్ఞా స్వీకారాలకు హాజరైన సభ్యులందరూ ప్రమాణము లేదా ప్రతిజ్ఞ చేసినట్లు భావిస్తున్నాను. ప్రమాణము లేదా ప్రతిజ్ఞ చేయని సభ్యులు ఎవరైనా ఉన్నట్లయితే వారు సభాపతి ఎన్నిక జరిగే ముందు లేదా తరువాత ప్రతిజ్ఞ స్వీకారము చేసి సంతకము చేయువచ్చును.

నేను ఈ సభను ఈ సాయంత్రం **5** గంటలకు వాయిదా వేస్తున్నాను.

(సభ మధ్యాహ్నం **3.31** నిమిషములకు, తిరిగి సాయంత్రం **5** గంటలకు సమావేశం కావడం కొరకు వాయిదా పడింది.)

(శాసనసభ సమావేశం సాయంత్రం 5.00 గంటలకు ప్రారంభమయింది)
(మిస్టర్ స్పీకర్ ప్రొటెం అధ్యక్షస్థానములో వున్నారు)

## సంతాప ప్రతిపాదన
## ఆంధ్రప్రదేశ్ శాసనసభ్యులు శ్రీ రావి హరిగోపాల్ మృతి పట్ల.

**మిస్టర్ స్పీకర్ ప్రొటెం :-** "ఆంధ్రప్రదేశ్ శాసనసభ్యులు శ్రీరావి హరిగోపాల్ మృతిపట్ల ఈ శాసనసభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది".

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- అధ్యక్షా, శ్రీ రావి హరిగోపాల్ గారు అక్టోబరు 13వ తేదీన రోడ్డు ప్రమాదంలో మరణించారు. వారు మరణించే నాటికి వారి వయసు 47 సంవత్సరాలు. ఆయన 1999 లో గుడివాడ నియోజకవర్గం నుండి ఎంఎల్ఏగా మొట్టమొదటిసారిగా ఎన్నిక కావడం, ఎం.ఎల్.ఏ. అయిన తరువాత ఓత్ తీసుకోక మునుపే మరణించడం జరిగింది. ఇది చాలా బాధాకరమయిన విషయమని తెలియజేస్తున్నాను. వారు 1985 నుండి 1990 వరకు గుడివాడ పట్టణాభివృద్ధి సహకార బ్యాంకు అధ్యక్షులుగా పనిచేశారు. ఒక యువకుడుగా అభ్యుదయపథంలో ముందుకు పోతూ తన నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని కలలు కన్నారు. ఆ నియోజక వర్గాన్ని ఒక ఆదర్శ నియోజక వర్గంగా చేయాలని కలలు కని ముందుకు పోతున్న సమయంలో వారు మరణించడం ఎంతో బాధాకరమయిన విషయమని తెలియజేస్తున్నాను. సమాజ శ్రేయస్సుకు ఎన్నో మంచి పనులు చేస్తూ, జన్మభూమి, పచ్చదనం పరిశుభ్రం వంటి ప్రభుత్వ కార్యక్రమాలలో పాల్గొంటూ, సామాజిక స్పృహతో అందరికీ మంచి చేయాలనే ఉద్దేశ్యంతో వారు బాగా కృషి చేశారని తెలియజేస్తున్నాను. వారి మరణం కేవలం గుడివాడ నియోజక వర్గానికే కాక ఆ జిల్లాకు కూడా తీవ్రమయిన లోటని తెలియజేస్తున్నాను. మనం ఒక విధంగా ఊహించితే విధి ఇంకొక విధంగా నిర్ణయించింది. ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేయాలని, సమాజ సేవ చేయాలని కలలుగన్న వ్యక్తి ఒక మ్యారేజికి వెళ్ళివస్తూ, లారీ ప్రమాదంలో మరణించడం జరిగింది. వారి సతీమణికి కూడా చాల తీవ్రమయిన గాయాలయి వారు కూడా హాస్పిటల్లో చాలా రోజులు ట్రీట్మెంటు తీసుకొన్నారు. ఆయన మృతి గుడివాడ

నియోజక వర్గానికి, కృష్ణాజిల్లాకే కాకుండా ఆంధ్రరాష్ట్రానికి కూడా తీరనిలోటు అని తెలియజేసుకొంటున్నాను. విధిని ఎవరం తప్పించలేము. వారు ఆ విధంగా విధికి బలయ్యారు. వారి మృతిపట్ల నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, వారి ఆత్మకు శాంతి కలగాలని, వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలియజేసుకొంటూ, సెలవు తీసుకొంటున్నాను.

**శ్రీ వడ్డే శోభనాద్రీశ్వర రావు** :- అధ్యక్షా, రావి హరిగోపాల్ గారు పిన్నవయసులోనే, గుడివాడ నియోజకవర్గ ప్రజలు ఎంతో ఆశపెట్టుకొని, ఆకాంక్షలు పెంచుకొని శాసనసభ్యుడిగా ఎన్నుకొన్న పరిస్థితిలో ఈ సభలో వారు అడుగు పెట్టకుండానే కాలం చేయడం చాలా బాధాకరం. ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు మన శాసనసభకు తీరనిలోటు. వారు చక్కని వినయ విధేయతలతో గుడివాడ ప్రాంత ప్రజలతో ఎంతో సత్సంబంధాలు కలిగివుండేవారు. వారి తండ్రి రావి శోభనాద్రి చౌదరిగారు శాసనసభ్యులుగా వున్నప్పుడు వారి తండ్రి అండదండలతో ఎన్నో మార్లు ప్రభుత్వ కార్యక్రమాలలో జన్మభూమి, మునిసిపాలిటీ అభివృద్ధి కార్యక్రమాలు వంటి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలలో తండ్రికి చేయూతగా వుండి చక్కగా అమలుచేసిన వ్యక్తి. వారు ఈ విధంగా అకస్మాత్తుగా కాలం చేయడం చాలా దురదృష్టకరం. అక్కడి ప్రజలు వారి మృతిపట్ల తీవ్రమయిన ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రిగారు వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారి మృతి పట్ల వారి కుటుంబసభ్యులకు నా ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

**శ్రీ ఎ. రాజేంద్ర ప్రసాద్** :- అధ్యక్షా, శ్రీ రావి హరిగోపాల్ ఆకాల మరణం చాలా బాధాకరమయిన విషయం. వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుకొంటున్నాను. వారి తండ్రి శ్రీ రావి శోభనాద్రి చౌదరి, వారి కుటుంబ సభ్యులు తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించకముందు కమ్యూనిస్టు పార్టీ సానుభూతిపరులు. ఆ కారణంచేత ఆ కుటుంబం ప్రభుత్వపరంగా కష్టనష్టాలకు గురయినా కూడా అట్టడుగున ఉన్న ప్రజానీకం పట్ల గొప్పభావంతో, పెద్దమనసుతో ఆ కుటుంబం పేద ప్రజలకు సహాకరించడం జరిగింది. రాజకీయాలలో ప్రవేశించిన తరువాత వారి తండ్రి ఆశయాలను అమలుజరపాలనే లక్ష్యంతో మొట్టమొదటిసారిగా శాసనసభకు వారు ఎన్నికకావటం జరిగింది. తన తండ్రి ఆశయాలు, పేద అట్టడుగు ప్రజానీకానికి సేవ చేయాలనే ఆయన కోరిక తీరకుండానే వారు మృతి చెందడం జరిగింది. ఆయన

ఆలోచనలు, ఆశయాలు, ఆయన యువకుడుగా వున్నప్పటి నుండి నాకు తెలుసు. విద్యార్థి దశ నుండి అనేక స్ఫూర్తి ఉద్యమాలు చేసి తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిన తరువాత ఆ పార్టీ తరపున అనేక సేవా కార్యక్రమాలలో ఆయన పాల్గొంటూ అతి చిన్న వయసులోనే మన అందరికీ దూరం కావడం చాలా బాధాకరమయిన విషయం. ఈ సందర్భంగా వారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ, వారికి భగవంతుడు శాంతి కలిగించాలని కోరుకొంటూ సెలవు తీసుకొంటున్నాను.

**శ్రీ కె. హనుమంతరావు (నూజివీడు)** :- అధ్యక్షా, ఇటీవల అకాల మరణం చెందిన గుడివాడ శాసనసభ్యులు శ్రీ రావిహరిగోపాల్ చిన్నతనం నుండి ప్రజలతో మంచి సంబంధాలు కలిగిన వ్యక్తి. గుడివాడ అర్బన్ బ్యాంకుకు అధ్యక్షులుగా వుండి తన సేవలను ప్రజలకు అందిస్తూ, తండ్రిగారికి చేదోడు వాదోడుగా వుండేవారు. తండ్రిగారు చేపట్టే అన్ని ప్రజాకార్యక్రమాలనూ హరిగోపాల్‌గారే నిర్వహిస్తూ వుండేవారు. గుడివాడ నియోజక వర్గ అభివృద్ధిలో ఆయన పాత్ర చాలా ఎక్కువ. ఆ నియోజక వర్గాన్ని మరింత తీర్చిదిద్దాలని మొట్టమొదటి సారిగా ఎం. ఎల్.ఎ. గా ఎన్నికైనారు. రావి శోభనాద్రిచౌదరిగారు కుమారులైన హరిగోపాల్‌గారికి ప్రజలతో సత్సంబంధాలు వున్నాయి. వారి తండ్రిగారి స్థానంలో వీరికి టికెట్ ఇవ్వడం, వీరు మంచి మెజారిటీతో గెలవడం జరిగింది. కాని దురదృష్టవశాత్తు జరిగిన ప్రమాదంలో వారు, వారి గన్‌మెన్ ప్రాణాలు కోల్పోవడం, వారి భార్యకు తీవ్రమైన గాయాలవడం జరిగింది. ఈ వార్త జిల్లా మొత్తాన్ని విషాదాన్ని నింపింది. జిల్లాలోని ప్రతి ఒక్కరూ తమ సొంత వ్యక్తి పోయినంతగా బాధ పడడం జరిగింది. ఇటువంటి ప్రమాదం జరగకుండా వుండి వుంటే వారు జీవితంలో ఇంకా బాగా పైకి వచ్చే వ్యక్తి. ఏది ఏమైనా వారు పోవడం జిల్లా మొత్తానికే తీరని లోటు. వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ నేను సెలవు తీసుకుంటున్నాను.

**శ్రీ పి. వెంకటేశ్వర రావు (ముదినేపల్లి)** :- అధ్యక్షా, హరిగోపాల్‌గారి అకాల మరణం చాలా దురదృష్టకరం. ఈ రోజు మన అందరితో పాటుగా ఆయన ప్రమాణ స్వీకారం చేయవలసిన పరిస్థితి. కనీసం అసెంబ్లీ ముఖం కూడా చూడకుండా ఈ రకంగా మృత్యువాత పడడం అనేది చాలా దురదృష్టకరం. బాధాకరమైన విషయం. వారిని గెలిపించి, వారి సేవలను అందుకోవలసిన గుడివాడ నియోజక

వర్గ ప్రజలందరికీ వారి మరణం ఒక పెద్ద లోటు. ఆయన గుడివాడ అర్బన్ బ్యాంకు ద్వారా ప్రజలకు అనేక సేవలు చేశారు. ప్రజలతో వారికి చక్కని సన్నిహిత సంబంధాలు వున్నాయి. వారు కోటీశ్వరులు అయినప్పటికీ, వున్నవారు లేనివారు అనే భేద భావం లేకుండా, గర్వం లేకుండా కలివిడిగా అందరితో కలసివుండే వ్యక్తి. నా నియోజక వర్గ చుట్టు ప్రక్కల గ్రామాలన్నీ కూడా గుడివాడ నియోజక వర్గ పరిధిలో వున్నాయి. ఆ కారణంగా నాకా ఆయనతో చాలా మంచి సన్నిహిత, స్నేహ సంబంధాలు వున్నాయి. మా నియోజక వర్గంలో అందరితో చనువుగా వుంటూ, ప్రక్క నియోజకవర్గ ఎం.ఎల్.ఏ లతో కలిసిమెలిసి వుండే వ్యక్తి మరణించడం చాలా బాధాకరం. వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ నేను సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి (మలక్‌పేట్):- అధ్యక్షా, మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో, మా ప్రక్క నియోజక వర్గంలో శ్రీ హరిగోపాల్‌గారితో కలసి పనిచేసే అవకాశం కలిగింది. ఆ సందర్భంలో వారి యొక్క నమ్రత, సహనశీలత్వం, పనిచేసే పద్ధతి నన్ను ఎంతో ఆకట్టుకుంది. ఇద్దరం ఈసారి అసెంబ్లీకి వస్తున్నామని వారు ఆ సందర్భంగా నాతో చెప్పడం జరిగింది. కాని నేను ఢిల్లీలో వున్నప్పుడు వారు యాక్సిడెంట్ లో చనిపోయినట్లు తెలియగానే ఎంతో బాధ కలిగింది. హరిగోపాల్ గారు అకారణంగా చనిపోవడం వారి కుటుంబానికి ఎంత నష్టమో ఆ నియోజక వర్గ ప్రజలకు సేవ చేసే ఒక మంచి నాయకుడు పోయినందువల్ల ప్రజలకు కూడా అంతే నష్టం. అభ్యుదయ భావాలు కలిగిన హరిగోపాల్‌గారి మృతి పట్ల నా విచారాన్ని తెలియజేస్తూ, వారి ఆత్మకు శాంతిని చేకూర్చాలని భగవంతుని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

డా. కోడెల శివప్రసాద రావు (నరసరావుపేట) :- అధ్యక్షా, గుడివాడ శాసనసభ్యులు శ్రీ హరిగోపాల్‌గారి హఠన్మరణం పట్ల ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని నేను బలపరుస్తున్నాను. ఆయన ఎన్నికలలో విజయం సాధించి అసెంబ్లీలో కాలు పెట్టకముందే, వారికి ఓటు వేసిన ప్రజలకు కొంచెమైనా సేవ చేయకముందే విధి వారిని బలిగొంది. ఆ దారుణమైన సంఘటనను నేను చూడడం జరిగింది. వారు, వారి గన్‌మెన్ మృతిచెందడం, భార్య గాయాల

పొందడం జరిగింది. వారే కాకుండా, వారి నాన్నగారు రావి శోభనాద్రి చౌదరిగారు శాసన సభ్యుడిగా మనకందరికీ తెలుసు. ఎంతో కష్టపడి పైకి వచ్చిన కుటుంబం. వారి తండ్రిగారు ప్రజా నాయకుడిగా మంచి సేవలు చేసారు. తాను వయోభారంతో రిటైర్ అవుతున్నానని, తన కుమారుని రాజకీయాలలోకి తీసుకురావలను కుంటున్నానని వారు చెప్పడం, వారి కుమారునికి టిక్కట్ ఇవ్వడం, వారు ఎన్నికలలో గెలవడం జరిగింది. కాని వారు ఆ పదవిలో కొనసాగకుండానే మరణించడం జరిగింది. వారు గుడివాడ అర్బన్ బ్యాంకు అధ్యక్షుడిగా ఆ ప్రాంత ప్రజలకు సేవచేసిన పరిస్థితి వుంది. వ్యాపార దక్షుడిగా అందరి మన్ననలూ పొందడం జరిగింది. వారి కుటుంబంతో నాకు చాలా పరిచయం వుంది. అటువంటి సభ్యులు ఇక్కడ లేకపోవడం సభకు తీరని లోటని భావిస్తూ వారి కుటుంబ సభ్యులకు నా సానుభూతిని తెలియజేస్తూ, వారికి ఆత్మశాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ నేను సెలవు తీసుకుంటున్నాను.

**శ్రీ కె. సుబ్బరాయుడు** :- అధ్యక్షా, స్వర్గీయ హరిగోపాల్‌గారి మరణం మనందరినీ కూడా చాల తీవ్రమైన దిగ్భ్రాంతికి గురి చేసింది. వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని కోరుకొంటున్నాను. వారు మంచి ఆశయాలు కలిగిన, ఉన్నత కుటుంబంలో జన్మించిన వ్యక్తి. ప్రజాసేవ చేయాలనే తపనతో, అర్బన్ బ్యాంకు అధ్యక్షుడుగా ఆ ప్రాంతంలో అనేక సేవలు చేస్తూ తండ్రి గారికి ప్రజాసేవలో సహకరిస్తూ, ప్రత్యక్షంగా ప్రజా సేవచేయాలనే మంచి ఆశయంతో గుడివాడ నియోజకవర్గంకు ఎన్నికైనారు. ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు , సంక్షేమకార్యక్రమాలు చేసి ఆ ప్రాంత ప్రజల మన్ననలు పొంది, మంచి తలంపుతో ముందుకు వచ్చిన హరిగోపాల్‌గారు అకాల మరణం చెందడం చాలా దురదృష్టకరం. వారి ఆత్మకు శాంతి కలుగజేయాలని భగవంతుని మరొక్కసారి ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు నా సానుభూతిని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

5.20 సా.

**శ్రీ గద్దె బాబురావు (చీపురుపల్లి)**:- అధ్యక్షా, రావి హరిగోపాల్‌గారి అకాల మరణం మనందరినీ దిగ్భ్రాంతికి గురి చేసిన మాట వాస్తవం. హరిగోపాల్‌గారు మరణించి వుండకపోతే ఈ రోజున మనందరితో పాటు ప్రమాణస్వీకారం చేసి వుండేవారు. వారు ఎన్నికైన తరువాత దురదృష్టవశాత్తూ ప్రమాణస్వీకారానికి కూడా నోచుకోకుండా ఆయన అకాల మరణానికి చాలా

చింతించవలసిన అవసరం వుందని మనవిచేస్తున్నాను. గుడివాడ అర్బన్ బ్యాంకుకు చాలా ప్రతిష్ఠాత్మకంగా జరిగిన ఎన్నికలలో ఆయన గెలవడమే కాకుండా గెలిచిన తరువాత అర్బన్ బ్యాంకుకు ఇలాంటి అధ్యక్షులు వుండాలి అని చాలా అనతి కాలంలోనే ప్రజలందరిచేతా అనిపించుకొన్న వ్యక్తి ఆయన. అంతేకాక ఆయన గుడివాడ చుట్టుప్రక్కల సుమారు **30, 40** కిలోమీటర్ల పరిధిలో వున్న గ్రామాలలో వ్యాపార రీత్యా చిరపరిచితుడు. గుడివాడ కేంద్రంగా వున్న వ్యాపారాలన్నీ ఆయన మీద ఆధారపడి వున్నాయి. వారి తండ్రికి వ్యాపారాత్మకంగా చేదోడువాదోడుగా వుంటూ వుండగా మొన్నటి ఎన్నికలలో అనుకోకుండా మా నాయకుడు వారికి టికెట్ ఇచ్చిన తరువాత గుడివాడ ఎన్నిక ఎంతో ప్రతిష్ఠాత్మకంగా జరిగిన విషయం మీకు తెలుసు. ఆ ఎన్నికలలో ఎంతో మెజారిటీతో గెలిచి ప్రజాభిమానం వుందని నిరూపించుకొన్న వ్యక్తి హరిగోపాల్‌గారు. విజయవాడకు పెళ్ళికి తరువాత వెళ్ళాలనుకొంటే అనుకోకుండా ఆయన ఇంట్లోనివారు బయలుదేరకముందే వెళ్ళారు. ఇక ఆ రాత్రి అక్కడే వుందామనుకొన్న వ్యక్తి అర్ధరాత్రి తిరుగు ప్రయాణమైతే కారు యాక్సిడెంట్లో దుర్మరణం పాలయ్యారు. వారితో పాటు వారి గన్‌మెన్ కూడా యాక్సిడెంట్‌లో చనిపోవడం జరిగింది. అలాంటి వ్యక్తి చనిపోయినందుకు చింతిస్తూ, వారి ఆత్మకు శాంతిని చేకూర్చాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తూ, వారి కుటుంబానికి నా ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

**శ్రీ డి. ఎన్. రెడ్యానాయక్ (డోర్నకల్):-** అధ్యక్షా, ఈ రోజు మనతోపాటు ఈ శాసన సభలో ప్రమాణ స్వీకారం చేయవలసిన వ్యక్తి రావి హరిగోపాల్‌గారు ఈ శాసన సభకు రాకుండానే, ఈ శాసన సభలో కూర్చోకుండానే రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందడం చాలా బాధాకరమైన, దురదృష్టకరమైన విషయం. రావి హరిగోపాల్‌గారు నాకు పరిచయం లేకున్నా గుడివాడ నియోజక వర్గ ప్రజలు తమ నియోజక వర్గానికి సేవ చేస్తారనే ఉద్దేశ్యంతో వారిని గెలిపించడం జరిగింది. **5** ఏళ్లపాటు వారు సేవ చేయాలనేది ప్రజల నిర్ణయం. అయితే వారు శాసన సభ ముఖం చూడకుండానే చనిపోవడం ఆ నియోజక వర్గం ప్రజలకు తీరని లోటు. అదేవిధంగా ఆ జిల్లాకు కూడా తీరని లోటు. వారు గెలిచినందుకు వారి కుటుంబ సభ్యులు ఎంతో సంతోషపడ్డారు. కాని వారం రోజులు తిరక్కుండానే వారు చనిపోవడం వారి కుటుంబానికి తీరని లోటు అని నేను భావిస్తున్నాను. పుట్టిన ప్రతివారూ ఎప్పుడో ఒకనాడు చనిపోవలసిందే, కాని మధ్యలో చనిపోవడం, అదీ

దుర్మరణం చెందడం చాలా బాధాకరమైన విషయం. రావి హరిగోపాల్‌గారి ఆత్మకు శాంతి చేకూర్చాలని మా పార్టీ తరపున భగవంతుణ్ని ప్రార్థిస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలియజేస్తున్నాను.

శ్రీ ఎన్. నరసింహారావు :- అధ్యక్షా రావి హరిగోపాల్‌గారు నాకు మంచి మిత్రులు, ఆయన చనిపోవడం చాలా దురదృష్టకరం. ఆయన చనిపోయిన విషయాన్ని గురించి పేపర్లో చూచి చాలా దిగ్భ్రాంతి చెందాను. ఆయన మంచి పరిపాలనాదక్షుడు. గుడివాడ అర్బన్ బ్యాంకును రాష్ట్రంలోనే ఉన్నత స్థాయికి తెసుకువచ్చిన వ్యక్తి ఆయన. ఆయన గుడివాడ నియోజకవర్గంలోనే కాకుండా పొరుగున వున్న ముదినేపల్లి మున్నగు నియోజక వర్గాలలో వున్న బ్రాంచీలద్వారా పేదవారికి చాలా ఆర్థిక సహాయం చేసి ఆదుకొన్నారు. అట్లాగే అన్ని వర్గాలవారికి కూడా ఆయన సేవలు అందించారు. గుడివాడ నియోజకవర్గ ప్రజలు అత్యంత అభిమానంతో, అధిక మెజారిటీతో గెలిపించినా ఆయన వారికి సేవలు చేయలేక పోవడం చాల దురదృష్టకరం. ఆయన కౌంటింగ్ అయిపోయినా, ఏ నియోజకవర్గం కౌంటింగ్ జరిగితే అక్కడ వుండి అందరితో ఆనందం పంచుకొన్నారు. నేను ఎం.ఎల్.ఎ.ను అన్న భావం లేకుండా ఒక సామాన్యుడిగా, నిరాడంబరమైన వ్యక్తిగా ప్రజలలో ఆనందాన్ని పంచుకొన్నారు. అలాంటి వ్యక్తి ఈనాడు లేకపోవడం చాలా దురదృష్టకరం. వారు మరణించినందుకు వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ సెలవుతీసుకొంటున్నాను.

**మిస్టర్ స్పీకర్ (ప్రోటెమ్) :-** శ్రీ రావి హరిగోపాల్ గారు **1999**వ సంవత్సరంలో గుడివాడ నియోజకవర్గం నుంచి మొదటిసారిగా శాసన సభ సభ్యుడిగా ఎన్నికయ్యారు. వీరు **1985** నుంచి **1990** వరకు గుడివాడ పట్టణాభివృద్ధి సహకార బ్యాంకు లిమిటెడ్ అధ్యక్షునిగా పని చేసారు. వీరు జన్మభూమి, పచ్చదనం, పరిశుభ్రత వంటి కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొనేవారు. వీరు **1999** అక్టోబరు **13**వ తేదీన రోడ్డు ప్రమాదంలో మరణించారు. వీరి వయస్సు **45** సంవత్సరాలు. వీరి ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటిద్దాం.

(శ్రీ రావి హరిగోపాల్ గారి మృతిపట్ల సంతాప సూచకంగా సభ రెండు నిమిషములపాటు మౌనం పాటించింది)

**మిస్టర్ స్పీకర్ ప్రొటెమ్ :** సభను రేపు ఉదయం 9.00 గం.లకు వాయిదా వేస్తున్నను.

(తిరిగి గురువారం తేది : 11.11.1999 ఉ. 9.00 గం. లకు సమావేశమగుటకు సభ 5.27 ని.లకు వాయిదా పడింది.)

*❖*